



# నవభూమి

జిల్లా అనుబంధం

14 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:12

www.epaper.navabhoomi.in


# సమర్థవంతమైన పరిపాలనతో మెరుగైన సేవలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజలకు సేవ చేసే భావన ఉంటేనే జిల్లాలో ఉండాలి
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తే వేటు తప్పదు
- ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు
- రోజూ చెత్త సేకరణ, డంప్ యార్డ్ కు తరలింపుపై డివిజన్ల వారీగా ప్రణాళిక
- వేసవికాలంలో తాగునీటి సరఫరా సజావుగా జరిపేందుకు కార్యాచరణ
- వ్యాధులు ప్రబలకుండా చర్యలు
- 15 రోజులలో షాపింగ్ మాల్స్‌లో ర్యాంప్‌లు ఏర్పాటు చేసేలా నోటీసులు జారీ
- మున్సిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష

10



**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి13:** ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు, సమర్థవంతమైన పరిపాలనతో మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై మునిసిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి మునిసిపల్ కమీషనర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, నీటి సరఫరా ప్రణాళిక, టౌన్ ప్లానింగ్, పన్ను వసూలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి పలు అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చెత్త పేరుకుపోతున్న 1248 ఖాళీ స్థలాలను గుర్తించడం జరిగిందని, వీటిలో ఎన్ని శుభ్రం చేశామో వాస్తవిక వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ప్రైవేటు స్థలాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు మరొకసారి అక్కడ చెత్త పేరుకొని పోకుండ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేటు ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, ఇతర ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా స్థల ఓనర్లకు నోటీసులు జారీ చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ముందుగా బేసిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. డంప్ యార్డ్ వద్ద సిమెంట్ రోడ్లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్పోరేషన్ పరిధిలో ప్రతి రోజూ చెత్త సేకరించి, డంపింగ్ యార్డ్ కు తరలించేలా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి 15 రోజులలో డివిజన్ల వారీగా ప్రణాళికలు సమర్పించాలని అన్నారు. నగరం కార్పొరేషన్ పరిధిలో మార్కెట్, జ్యూస్ షాపులు, హెూటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాల నుంచి చెత్త సేకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వ్యాపారుల నుంచి రెగ్యులర్ గా ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ చెత్త సేకరణ సమయాలలో మార్పులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేయాలని, కార్పొరేషన్ పరిధిలో ముందుగా 10 హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో బృందాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. కమర్షియల్ చెత్త సేకరణలో అవసరమైన చర్యలు తీసుకునేలా చూడాలని, పారిశుధ్య నిర్వహణలో కార్పొరేషన్ కు సహకరించని వ్యాపారుల ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేసేందుకు సైతం వెనుకాడవద్దని కలెక్టర్ తెలిపారు. రాబోయే వేసవి కాలంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నీటి లీకేజీ లను అరికట్టాలని, పైప్ లైన్ లో అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు అధికంగా వచ్చిన డివిజన్ లలో వ్యాధుల నియంత్రణకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకుని అధికారులు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్, వాణిజ్య షాపుల ఆక్రమణలను తొలగించాలని, ఫుట్ పాత్ ఆక్రమణలపై నోటిసులు జారీ చేసి షిఫ్ట్ చేయించాలని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలలో దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపులను 15 రోజులలో ఏర్పాటు చేసే విధంగా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ర్యాంపుల నిర్మాణంలో రోడ్ల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. వాణిజ్య వ్యాపారాలు ఇష్టారీతిన రోడ్లపై ఫ్లెక్సీలు, హెూర్డింగులు ఏర్పాటు అవుతున్నాయని, అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ప్రింట్ చేసిన ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలకు, వ్యాపారులకు భారీగా జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. జూబ్లీ, నెహ్రూనగర్, ఎన్.ఎస్.పి. కెనాల్, స్టేడియం, కోర్టు, గుంటుపల్లి సత్రం వద్ద షాప్స్ బయటికి రావడం వల్ల ట్రాఫిక్ సమస్య అధికం అవుతుందని, ట్రాఫిక్ పోలీస్, మున్సిపాలిటీ సమన్వయంతో రోడ్ల పైకి వచ్చిన షాప్స్ తొలగింపుకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. వారం రోజుల పాటు అక్కడి వ్యాపారులకు సర్ది చెప్పి సామరస్యంగా పని జరిగేలా చూడాలని, వారం తర్వాత నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో రోడ్డు కట్టింగ్ అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని, అనుమతి లేకుండా రోడ్డు కటింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేయాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్లు నాణ్యత లేకుండా ఉన్నాయని, కొత్త రోడ్లు కూడా త్వరగా పాడవుతున్నాయని అన్నారు. నూతనంగా నిర్మించే రోడ్ల నాణ్యత పరీక్షించే వరకు బిల్లుల చెల్లింపు చేయవద్దని అన్నారు. నగరంలో జరుగుతున్న నిర్మాణాల సామాగ్రి, ఇటుకలు, ఇసుక, సిమెంట్ రోడ్ల పై వేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని, ఎవరైనా వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని,

# గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని, కొత్తగూడెం లోని ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ లో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ మండల స్థాయిలో పిఓ లకు ఏపీవోలకు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగూడెం డివిజన్, భద్రాచలం డివిజన్ లో ఉన్న 409 మంది రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఈరోజు ఇక్కడ శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు, ఏ ఆర్ ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగరాజశేఖర్, మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ, శ్రీనివాసరావు, చలపతి రాజు, దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్.కుమార్, ఆనంద్ కుమార్ స్వామి, వరప్రసాద్ పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

- ఇసుక రీచ్ లను పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** చర్ల మండలం చింతకుంట, మొగళ్లపల్లి ఇసుక రీచ్ లను కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచ్ లలో స్టాక్ రిజిస్టర్ను, స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు.

ఇసుక రీచ్ లో లోడింగ్ చేస్తున్న ట్రాక్టర్,లారీల లోడింగ్ వివరాలను అక్కడ పని చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు.ఇసుక రీచ్ లో రోజువారీ ఎన్ని లారీలు లోడింగ్ అవుతున్నాయి అని గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక రిచ్ లో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. సొసైటీ సభ్యుల పని వేళలు, వే బిల్లుల తనిఖీ సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ఇక ఇసుక ఎవరైనా తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక తీసుకువెళ్లకూడదన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ ఎం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మా బిడ్డని త్వరగా అప్పగించేలా చూడండి

4

# ఆరు గ్యారంటీల అమల కొరకు 20న చలో హైదరాబాద్

## ఆలిండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం



**గుండాల ఫిబ్రవరి 13 నవభూమి:** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే వందరోజుల్లో అమలు చేస్తామని ప్రకటించింది కానీ అధికారంలోకి వచ్చి14 మాసాలైనా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం, జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి అరెం నరేష్ అన్నారు. ఈ సందర్భంగా రోల్లగడ్డ గ్రామంలో జరిగిన గ్రూప్ మీటింగ్లో వీరు మాట్లాడుతూ రైతు భరోసా 15000 ఎకరాకు, మహిళలకుమహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు నెలకు 2500, వృద్ధాప్య పింఛన్ 4000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, కొత్తగా పెళ్లి అయిన వధూ,వరులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం లాంటి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఈ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ హామీల అమలు కొరకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలిపి అధికార కాంగ్రెస్ పార్టీకి కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ మండల నాయకులు పునెం పొట్టయ్య, భూక్యా వెంకన్న, పూణెం నరసయ్య (పటేల్) ఈసం రామస్వామి, ఈసం గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కమ్మ సంఘం కార్యవర్గం



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 13:** ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం నూతన కమిటీ గురువారం బాధ్యతలు స్వీకరించింది. సంఘ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు తీసుకున్నారు. తర్వాత సంఘం చేపట్టబోయే కార్యక్రమంల గురించి చర్చించారు. అందరి సహకారంతో కార్యక్రమంలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, పోతినేని భూమేశ్వర్ రావు, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి ప్రసాద్, తుమ్మలపల్లి నాగేశ్వరావు, కోలేటి నవీన్, కమ్మ సంఘం మాజీ అధ్యక్షులు వేజెళ్ల సురేష్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ పాల్గొన్నారు.

# కొలను కలిసిన ఎన్టీఆర్ నగర్ కాలనీ నాయకులు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** 191 నివాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదాపూర్వకంగా కలిసి కాలనీలో పలు సమస్యలను వివరించడం జరిగింది.

# తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలి

## ■ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు



**ములకలపల్లి ఫిబ్రవరి 13 నవభూమి:** తునికాకు ట్రైనింగ్ పనులు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గౌరి నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి ఆఫీస్ స్టాఫ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు సేకరణ గిరిజనులకు, గిరిజనేతరులకు రెండో పంటగా ఉంటుందని నేటికీ ప్రూనింగ్ పనులు ప్రారంభించకపోవడంతో గిరిజనులు, గిరిజనేతర ప్రజలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం తునికి ఆకు సేకరణకు టెండర్లు పిలిచి సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు గిరిజనేతరులకు తునికాకు సేకరణ వల్ల ఒకొక్క కుటుంబానికి 20 నుంచి 50 వేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి నెల చివరి వారంలో తునికాకు కొమ్ముకొట్టుడు పనులు ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉండగా ప్రభుత్వం నేటికీ కొమ్ము కొట్టుట పనులు ప్రారంభించపోవడంతో ప్రాంతంలో ఉన్న గిరిజనులు, గిరజనేతర ప్రజలకు తనికాకు సేకరణ ఉపాధిని కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే తునికాకు కొమ్ము కోట్టుట పనులు ప్రారంభించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కట్ట రేటు పెంచాలని, పెండింగ్ లో వున్న బోనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొడియం వెంకటేశ్వర్లు, గద్దం వెంకటేశ్వర్లు, శసగాని వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ చట్టాలను అమలు చేయాలి

## ■ ఏజెన్సీలో ఇసుక మాఫియా అధికారుల నిర్లక్ష్యం, ఆదివాసీ చట్టాలు నిర్వీర్యం



**గుండాల ఫిబ్రవరి 13 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాద్రి జిల్లా అత్యవసర సమావేశం జిల్లా అధ్యక్షులు విసి దొర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈసాల సురేష్ పాల్గొని మాట్లాడుతూ గుండాల మండలం లో గల జీవనది అయిన కిన్నెర సాని వాగులో అక్రమ ఇసుక వ్యాపారాలు రాజ్యం ఏలుతుంటే, చట్టాలను అమలు చేయవలసిన మండల స్థాయి మరియు జిల్లాస్థాయి అధికారులు, అదేవిధంగా ప్రశ్నించాల్సిన ఆదివాసి రాజకీయ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వారి పని కానట్లు, నిర్లక్ష్యం వహించడం వల్ల కొంతమంది గిరిజనేతర బడా బాబులు ఎటువంటి అనుమతులు లేకుండా ఏజెన్సీ ఆదివాసి చట్టాలను మరియు వోల్టాచట్టం, గ్రౌండ్ వాటర్, మైనింగ్, పర్యావరణం, పీసాచట్టం,1/70 చట్టం చట్టాలను తుంగలో తొక్కి, ఆదివాసీలకు, ప్రభుత్వానికి చెందవలసిన కోట్ల రూపాయల విలువ గల ఇసుకను వ్యాపారం చేస్తుంటే, ఈ ప్రాంతంలో ప్రజాస్వామ్యం, ప్రభుత్వ పరిపాలన ఉన్నట్టా? లేనట్టా? అని ప్రశ్నించారు. ఆదివాసుల చట్టాలను హక్కులను కాపాడవలసిన అధికారులు స్థానిక రాజకీయ నాయకులే మైదాన ప్రాంత గిరిజనేతరులను ప్రోత్సహించి వారు ఇచ్చే ముడుపుల కొరకు చట్టాలను లెక్క చేయక దోచిపెడుతున్న రాజకీయ నాయకులకు ఆదివాసి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ చట్టాలపైన అవగాహన కల్పించవలసిన పీసా కోఆర్డినేటర్లు చేత ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గుండాల,ఆళ్లపల్లి, మణుగూరు, పినపాక చర్ల, దుమ్ముగూడెం లలో చైతన్య కార్యక్రమాలు చేపట్టి ఇలాంటి అక్రమ వ్యాపారం సాగించే విధంగా గిరిజనేతలను ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులకు బుద్ధి చెప్పే రోజులు తొందరలోనే ఉన్నాయని, దానిని గమనించి కొన్ని రాజకీయ పార్టీలు ముసులుకోవాలని, లేకపోతే ఈ ప్రాంతంలో వారి పార్టీలకు ముప్పు తప్పదని హెచ్చరించారు. ఆదివాసి చట్టాలను తుంగలో తొక్కి రాజకీయ నాయకుల బెదిరింపులకు తలొగ్గి, అర్ధరాత్రి రిస్క్ చేసి అక్రమ ఇసుక తరలిస్తున్న వారిని పట్టుకుని మండల ఆఫీసర్లకు అప్పచెప్పిన యువతను ప్రోత్సహించడం మాని, దొంగలకు కొమ్ము కాసి వారి పైన ఎటువంటి యాక్షన్ తీసుకోకుండా ఎటువంటి చర్యలు లేకుండా వదిలి పెడుతున్న మండల స్థాయి అన్ని శాఖల అధికారుల పైన కలెక్టరకి, పిఒకు, కమిషనర్లకు కంప్లైంట్ చేసి వీరిపైన చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. గుండాల మండలానికి వచ్చిన ఉపాధి హామీ రోడ్లు నిర్మాణ పనులను స్థానిక ఆదివాసీల చేతనే నిర్మించాలి, లేకపోతే ప్రభుత్వ అధికారుల చేత నిర్మించాలి .అంతేగాని స్థానికేతరులైన గిరిజనేతర వ్యక్తుల చేత సీసీ రోడ్ల నిర్మాణం చేపడితే కచ్చితంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి సోలం రామారావు, గుండాల మండల అధ్యక్షులు పునెం రమనబాబు, మణుగూరు కార్యదర్శి కంగల ప్రవీణ్, టేకులపల్లి కార్యదర్శి కొరం సమ్మయ్య, గొగ్గెల సుధాకర్, జబ్బ సుదర్శన్, కొడేం రమేష్, వేణు మొదలగువారు పాల్గొన్నారు.

# హమాలి మిల్ వర్కర్స్ యూనియన్ మహాసభను జయప్రదం చేయాలి

## ■ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 13:** ఈ నెల 21న ఖమ్మంలో జరుగు తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సుమారు 5 లక్షల పైగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి హమాలీలు ఉన్నారు వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కు లేక వెట్టిచాకిరీగా చేస్తున్న పరిస్థితి ఉంది, వారి సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం అనేక పోరాటాలు వహించింది ఆ పోరాటాల వారసత్వం కలిగిన ఖమ్మం నగరంలో ఫిబ్రవరి 21నా ఖమ్మం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర మహాసభ 300 మంది హమాలీ ల తో జరుగుతుంది ఈ మహాసభ పోస్టర్లను ఈరోజు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిమంది కార్మికులు తన శ్రమను ధారపోస్తున్నప్పటికీ శ్రమఫుదగ్గ ఫలితం లేని పరిస్థితి ఉంది నేడు రాష్ట్రంలో అధికారం ఉన్నటువంటి ప్రభుత్వం నిత్యవసర వస్తువు ధరలను విపరీతంగా పెంచి పరిస్థితి ఉన్నది. ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కార్మికులు పస్తులతో ఉండి పనిచేస్తున్న పరిస్థితి ఉంది, ఈ స్థితిలోనే ఖమ్మం నగరంలో జరగబోయే మహాసభల్లో హమాలీ సమస్యల మీద సమగ్రంగా చర్చించి భవిష్యత్తులో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అమలు కనీస వేతన చట్టం అమలు చేయాలని హమాలీలకు కూడా అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇల్లు కట్టించాలని రేషన్ కార్డ్ ఇవ్వాలని డిమాండ్స్ తోనే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమం కూడా నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది ఈ మహాసభలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ లు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసు, జిల్లా నాయకులు బొమ్మకంటి రమేష్, జలగం రాంబాబు, మురుకలపల్లి లక్ష్మీనారాయణ, లచ్చయ్య, పాక లింగయ్య, ఐలయ్య, రవి, దాసు, రమేషు, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# లలిత ఆశయ సాధనకై కృషి చేయాలి: సీపీఎం



**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 13:** మండలంలోని పెద్దతండా గ్రామానికి చెందిన సీపీఎం మహిళా నాయకురాలు మూడ్ లలిత ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దతండా గ్రామంలో మూడ్ లలిత ఐదో వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. పార్టీ పట్ల చాలా నిబద్ధతగా ఉండే లలితను రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు రావడం బాధాకరమన్నారు. ఎన్ని కష్టాలు, నష్టాలు, ఇబ్బందులు ఎదురైనా, వాటన్నిటిని తట్టుకొని తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వీర వనిత లలిత అన్నారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందంటారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నందిగామ కృష్ణ, మోరబోయిన పుల్లయ్య, ఏటుకూరి ప్రసాదరావు, కస్థాల ఆంటోనీ, కుమ్మరికుంట్ల శ్రీనివాసరావు, నూకల బాలరాజు, నందిపాటి లక్ష్మయ్య, లలిత భర్త మూడ్ మంగిలాల్, కుమారులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై పెనుభారం మోపుతున్న మోడీ

### ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ



**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 13:** పేదలపై పెనుభారం మోపుతూ మోడీ పెద్దలకు అండగా ఉంటున్నాడని ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ అన్నారు. మండలంలోని కస్నాతండా గ్రామంలో గురువారం వ్యవసాయ కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సరళ మాట్లాడారు. భీమా రంగంలో 1000 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం వల్ల ఎల్ఐసి తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. మోడీ అజెండా పేదలను నిరుపేదలుగా చేయడమేనన్నారు. పేద ప్రజల నడ్డి విరిచి పారిశ్రామికవేత్తల జేబులు నింపుతున్నారని విమర్శించారు. బడ్జెట్ ను సవరించాలని ఉపాధి హామీ పథకానికి, విద్యా, వైద్యానికి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు. బిజెపి అధికారం చేపట్టాక మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని విమర్శించారు. దళిత, గిరిజనుల పట్ల బిజెపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తమ నిజస్వరూపాన్ని బయటపెడుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా లౌకిక శక్తులు ఏకమై బిజెపికి తగురీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బండి పద్మ, మండల కార్యదర్శి పెండ్యాల సుమతి, సీపీఎం డివిజన్ నాయకులు భూక్య నాగేశ్వరావు, మండల కమిటీ సభ్యులు పొన్నం వెంకటరమణ, ఊరుబండి చంద్రయ్య, పొన్నం భాస్కరరావు, మమార్తి ఉపేందర్, అవిరేణి నాగరాజు, కోటయ్య, గురవయ్య, భూక్య సైదమ్మ, మార్తి శైలజ, నాగు బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# బాలల ప్రపంచ రక్తహీనత అవగాహన రోజు గురువారం నాడు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, నవభూమి ప్రతినిధి-** ఇండియాలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలు నిమోనియా వల్ల చనిపోతా రని నీలోఫర్ ఆస్పత్రి సూపరిండెండెంట్ డాక్టర్ రవికుమార్ తెలిపారు

# నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మున్నేరు నదీ పరివాహక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి13:** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచికంటి నగర్, బొక్కలగడ్డ మున్నేరు నదీ ప్రాంతంలో కాలినడకన నడిచి ఆ ప్రాంత నివాసితులతో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నీటి ప్రవాహానికి అంతరాయం లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రెయిన్లకు ఉన్న మరమ్మత్తులు పూర్తి చేయాలని, సీసీ ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి చెత్త సేకరణ బండి వచ్చేలా చూడాలని, 3 బ్రిడ్జిల వద్ద చెత్త అధికంగా ఉందని, వీటిని ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్నేరు నదీ పరివాహక ప్రాంతం మహిళలతో మాట్లాడుతూ, మహిళా సంఘాలు చర్చించుకొని టైలరింగ్, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, వాటి గ్రౌండింగ్ కు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాగా చూస్తున్నారా, వైద్యం అందుతుందా వివరాలు తెలుసుకున్నారు. అక్కడున్న మహిళా తన అమ్మాయికి కంటి చూపు సమస్య ఉన్నదని తెలుపగా, సదరం క్యాంపులో చూపుకు సంబంధించి పరీక్షలు చేసి సర్టిఫికెట్ మంజూరు చేస్తామని అన్నారు. గతంలో వరద బీభత్సం వచ్చిందని, భవిష్యత్తులో వరద కష్టాలు పునరావృతం కావద్దంటే మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దీనికోసం ఎవరి ఇళ్లయినా తీయాల్సి వచ్చినా నూతన ఇండ్లు అందించిన తర్వాత తొలగిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మున్నేరు నదీ వద్ద శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం దగ్గర ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద వద్ద కొబ్బరికాయ కొట్టారు. అక్కడ ఉన్న శివ సత్తులతో మాట్లాడుతూ, మున్నేరు వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, రిటైనింగ్ వాల్ నిర్మాణం అయిన తర్వాత గద్దెల వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సౌకర్యాల కొరకు చర్యలు చేపడతామని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, జవాను, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.











# నాగారంలో విజయవంతంగా సిపిఐ గ్రామ శాఖ మహాసభ





**పాల్వంచ ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండల పరిధి లోని నాగారం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ మహాసభ పొదిలి శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సభకు ముఖ్య అతిధి పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 లో ఆవిర్భవించిందని నేటికీ 99 సంవత్సరాలు పూర్తయి 100వ సంవత్సరంలో అడుగు పెట్టిందన్నారు. ఇంతవరకు 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన పార్టీ భారతదేశంలో ఏది లేదని, మొదట్లో కాంగ్రెస్ పార్టీ ఆవు దూడ గుర్తుతో ఏర్పడినా అది మధ్యలోనే పోయిందని, 1960 తరువాత ఇందిరాగాంధీ చేయి గుర్తు కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసిందన్నారు. ఈ మధ్యకాలంలో ఎన్నో పార్టీలు ఆవిర్భవించి మధ్యలోనే అంతరించి పోయాయని భారత కమ్యూనిస్టు పార్టీ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కాలం నుంచి ఇప్పటివరకు ప్రజల తరఫున నిలబడి లక్షలాది ఎకరాల భూములు పేదలకు మంచి ఇంటి స్థలాలు ఇప్పించి, స్థానిక సమస్యల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేస్తూ ఎన్నో సాధించి పెట్టిందన్నారు. అందుకే కమ్యూనిస్టు పార్టీ ప్రజలలో ఎల్లకాలం మనగలుగుతుందని అన్నారు. నాగారం గ్రామంలో పేద ప్రజలందరూ కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా అభివృద్ధి కావాలని కోరారు. ఈ సభలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, మండల నాయకులు నిమ్మల రాంబాబు పాల్గొన్నారు. సభ అనంతరం 21 మందితో నూతన కమిటీని ఎన్నుకొన్నారు. కమిటీ కార్యదర్శిగా సాయిలు వెంకన్న, సహాయ కార్యదర్శులుగా డేరంగుల రామయ్య, మహంకాళి లాజర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## చర్చి నిర్మాణానికి పూర్ణచంద్రారెడ్డి వితరణ



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 13:** మండల పరిధిలోని మామునూరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న చర్చికి కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి 50 వేల రూపాయలు విరాళం గురువారం చర్చి ఫాదర్ కు అందించారు.తాము నూతనంగాచర్చి నిర్మాణం చేస్తున్నామని అడగ్గానే 50 వేల రూపాయలు పూర్ణచంద్ర రెడ్డి అందించారని,వారి కుటుంబాన్ని ఏసుక్రీస్తు అన్నివేళలా రక్షించాలని కోరారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూర్ణచంద్రారెడ్డిని చర్చి పాస్టర్,గ్రామస్తులు,సంఘస్తులు అభినందించారు.

## రైలు ఢీకొని వృద్ధురాలి మృతి



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 13**: ఖాజీపేట నుంచి విజయవాడ వైపు వెళ్లే గుర్తు తెలియని రైలు ఢీ కొని గార్ల కు చెందిన అంబటి సక్కుబాయి (65) మృతి చెందిన సంఘటన గురువారం గార్ల రైల్వేస్టేషన్ లో జరిగింది. గార్ల జీవంజిపల్లి గ్రామానికి ఏదో పని నిమిత్తం రైలు పట్టాలు దాటుతుండగా వేగంగా వస్తున్న రైలు ఢీ కొట్టింది. దీంతో సక్కుబాయి అక్కడిక్కడే మృతి చెందింది.డోర్నకల్ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 13:** తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కొమర్రాజు జగదీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గార్లలో గురువారం జరిగిన ఫోరం మండల సభ్యుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు, 25 వేల రూపాయల పెన్షన్, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఫోరం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా షేక్ జానిమియా, ఉపాధ్యక్షుడు గా దార్ల మల్లి బాబు, ప్రధాన కార్యదర్శి గా బత్తుల నాగచారి, సహాయ కార్యదర్శి గా పిల్లల మర్రి వీరస్వామి, ఫోరం గౌరవ అధ్యక్షుడుగా జడ సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలుగా బాల బత్తుల సునిత, సభ్యులు గా రాజశేఖర్, గణేష్, రుక్మారావు, సతీష్, శ్రీను, ప్రశాంత్, వెంకట్, వనిత, సునిత, మన్సూర్ లను ఎన్నుకున్నారు.



# దేశం మగ్గుతోంది: ఎమ్మెల్యే కూనంనేని

- ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి
- ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానే
- స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిపిఐ సిద్ధం
- సీపీఐ శత వసంతోత్సవాలు పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణంకోసం నాంది కావాలి






**పాల్వంచ ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోందిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని వాసవి బాంకెట్ హాల్ లో సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి ప్రభుత్వం ఉందని, అధికారం కోసం బిజెపి ఎంతకైనా తెగిస్తున్నారుని, అందులో భాగంగానే అక్రమ కేసులు పెట్టీ సీబీఐ, ఈ డి ద్వారా దాడులు జరుపుతూ ప్రతి పక్షాలను భయపెడుతున్నారుని విమర్శించారు. మావోయిస్టులును మార్చ్ వరకు లేకుండా చేస్తాం అని అమిత్ షా ప్రకటన వెనక ఆంతర్యం ఏంటి అని, ప్రశ్నించే గొంతుకులను నలిపివేయటమే బిజెపి ఎజెండాగా పెట్టుకుందని విమర్శించారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానేని అన్నారు. సమ సమాజ స్థాపన-సోసిలిస్టు రాజ్య సాధనే కమ్యూనిస్టుల లక్ష్యం అని, అందుకోసం ఎటువంటి త్యాగాలకైనా వెనకాల పోమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిపిఐ సిద్ధంగా ఉందని, పొత్తులు సర్దుబాట్లు ఎన్నికల వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి పంచాయతీలో సిపిఐ కి ప్రాతినిధ్యం వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జిల్లా వ్యాప్తంగా సిపిఐ శత వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని, శతవసంతాల వేడుకలతో పార్టీ ప్రజా సంఘాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సర్ రెడ్డి పుల్లారెడ్డి, సలీం, కే సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, కమటం వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మి కుమారి, నారాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, ఉప్పుశెట్టి రాహుల్ బంధం నాగయ్య, గుగులోత్ రామ్ చందర్, డి సుధాకర్, జి రామకృష్ణ, సతీష్, బుర్ర కేశవరావు, నారాయణ, ఎండి యూసుఫ్, ధర్మ, గుగ్గిల కృష్ణ, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాచవరంలో ఘనంగా శివాలయ ప్రతిష్ఠ



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 13**: మండల పరిధిలోని కాచవరం గ్రామంలో గ్రామానికి చెందిన దేవరాల గోపాలరావు ఆధ్వర్యంలో శివాలయ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్టలు గురువారం ఘనంగా నిర్వ హించారు.గ్రామంలో నూతనంగా శివాలయం నిర్మించేందుకు గోపాలరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు కమిటీగా ఏర్పడి,గ్రామస్తుల దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించారు.ఈ ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామానికి చెందిన ఆడపడుచులు బుధవారం రాత్రికే గ్రామానికి చేరుకున్నారు.గ్రామంలో బంధుమిత్రులు,ఆడపడుచుల రాకతో సందడి నెలకొంది.ప్రతి ఇంటిలో మామిడి తోరణాలు కట్టి స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.ఈ ఆలయ నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు,రైతులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు విరాళాలు అందించారు.ప్రతిష్టా కార్యక్రమం ధ్వజస్తంభ ప్రతిష్ట అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, మూల్పూరి శ్రీనివాసరావు,తెలుగుదేశం మండల అధ్యక్షులు,రాజుపాలెం మాజీ ఎంపీటీసీ లు దోమందుల సామేలు, ఎలిజిబెత్ రాణి,వేముల వెంకటేశ్వర రావు,కోగంటి సత్యనారాయణ,శివాలయ ధర్మకర్త దేవరాల గోపాలరావు,కేసు నర సింహ,మేకల రమేష్,బొగ్గుల సత్యనారా యణ రెడ్డి,కొర్లపాటి శ్రీనివాసరావు, కుంపటి శ్రీనివాసరావు,కొర్లపాటి వెంకటేశ్వ రావు,మన్నే మోహన్ రావు,రామారావు, గ్రామస్తులు,తదితరులు ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్నారు.

# మా బిడ్డని త్వరగా అప్పగించేలా చూడండి

**కొత్తగూడెం ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** బూర్గంపాడు కస్తూరిబా పాఠశాలలో అదృశ్యమైన ఇంటర్మీడియట్ విద్యార్థిని త్వరగా వెతికి మా అమ్మాయిని తమకు అప్పజెప్పాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం డీఈఓ కి వినతిపత్రం ఇచ్చారు. స్పెషల్ ఆఫీసర్ని కస్తూరిబా పాఠశాల కళాశాల బూర్గంపాడు వార్డెన్ ని సస్పెండ్ చేసి హాస్టల్లో గురుకులాల్లో ఆశ్రమ పాఠశాలలో కస్తూరిబా పాఠశాలలో తల్లి లేదా తండ్రి మాత్రమే వస్తే పిల్లలని ఔటింగ్ కి పంపించాలని, చుట్టాల పేరుతో ఎవరు వచ్చినా మహిళ విద్యార్థినీలను బయటికి పంపించకూడదని కోరారు.అమ్మాయి మిస్సై 13 రోజులు అవుతున్నప్పటికీ కనీసం పోలీసు వాళ్ళు కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మరియు వార్డెన్లపై కస్తూరిబా పాఠశాలల కళాశాలల జిల్లా అధికారి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఖచ్చితంగా కస్తూరిబా పాఠశాల స్పెషలాఫీసర్ ని వార్డెన్ ని క్లాస్ టీచర్ని సస్పెండ్ చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో డీఈఓ కి వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన దాంట్లో తల్లితండ్రులు కుల పెద్దలు, శివశంకర్ పాల్గొన్నారు



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 13:** గార్ల అలిగేరు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను గురువారం గార్ల పోలీసులు పట్టుకున్నారు. బయ్యారం మండలం సంతులాల్ పోడు తండాకు చెందిన తేజావత్ శ్రీను సత్య నారాయణ పురం సమీపంలోని అలిగేరు నుంచి ఇసుకను తరలిస్తుండగా సత్య నారాయణ పురం లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఇసుక లోడు తో ఉన్న ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాష తెలిపారు. మండలం లో ఎవరైనా అక్రమంగా రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మంత్రి పొంగులేటికి స్వాగతం పలికిన రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ కు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్వాగతం పలికారు. ములకలపల్లి మండల మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి సోదరులు బత్తుల దుర్గారావు కుమార్తె వివాహం స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్-1 లో జరిగిన సందర్భంగా పొంగులేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్వాల తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, మహీపతి రామలింగం, దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## మాల బంటి కుటుంబాన్ని కలవండి

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 13 :** కుల దురహంకార హత్యకు గురైన మాల బంటి కుటుంబాన్ని కలువాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లను హైకోర్టు గురువారం ఆదేశించింది. మాల బంటి అలియాస్ కృష్ణ బార్య బార్గవి కుటుంబం సభ్యులు హైకోర్టు ను ఆశ్రయించారు. బాధితుల తరపున హైకోర్టు న్యాయవాది ఎద్దు దివాకర్ వాదిస్తూ బంటి హత్య జరిగి దాదాపు ఇరవై రోజులు అవుతున్న బాధిత కుటుంబాన్ని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం ప్రకారం జిల్లా కలెక్టర్, ఎస్పీ లు పరామర్శించి భరోసా కల్పించలేదన్నారు.మూడు వారాలలో కుటుంబాన్ని కలిసి వారికి భరోసా కల్పించాలని ఆదేశించారు. హత్య జరిగిన తర్వాత దివాకర్ అధ్వర్యంలో నిజ నిర్దారణ చెసి బాధితులను పరామర్శించి ఉన్నత...

# కుష్ఠు వ్యాధిపై అవగాహన సదస్సు





**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 13 నవభూమి:**-మహాత్మాగాంధీ వర్ధంతి రోజు 30 జనవరి నాడు ప్రారంభం అయిన అవగాహన సదస్సులు గురువారం తో ముగిశాయి. చివరి రోజు నాడు అశ్వారావుపేట లో స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో స్థానిక హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ ఎల్ ఎ సి ( స్పా ర్ష లెప్రసి అవేర్నెస్ కంపెయిన్ ) ఈ కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడుతూ ఈ కుష్టు వ్యాధి అనేది ముఖ్యంగా వ్యాధికి గురైన వ్యక్తి నుండి వచ్చే తుంపర్లు వేరొక వ్యక్తికి సోకటం వలన వ్యాధి వచ్చే అవకాశం ఉన్నదని, అది కూడా ఒకవేళ ఎదుటి వ్యక్తి అనారోగ్యంగా ఉంటే వారికి సైతం వచ్చే అవకాశం వున్నదని, ఇది కూడా 3 సంవత్సరాల తర్వాత ఈ వ్యాధి లక్షణాలు బయట పడతాయి అని చెప్పారు. అదేవిధంగా ఒంటి మీద కొంతమందికి రాగి రంగులో, ఎరుపు రంగులో స్పర్శ లేని మచ్చలు వుంటే, మరికొంత మందికి నరాల పైన కూడా వచ్చే అవకాశం ఉందని, ఈ వ్యాధి ఆడ, మగ అనే తేడా లేకుండా ఎవరికైనా రావచ్చని, ఇది ఎ పూర్వకాలం లో చేసిన తప్పు వలన రాదని అన్నారు. ఒంటిమీద రాగి, ఎరుపు రంగు స్పర్శ లేని మచ్చలు ఉంటే ఈ మచ్చలకు ఎం డి టి మందుల ట్రీట్మెంట్ తో వీటిని వారు ఆరు నెలలు పూర్తిగా వాడితే సరి పోతుందని విద్యార్థులకు వివరించారు. ఈ మందులన్నీ కూడా ప్రభుత్వం వారు ఉచితంగా ఇస్తారు అని తెలియచేయడం జరిగినది. మచ్చలను నిర్లక్ష్యం చేస్తే ఆ వ్యక్తికి అంగవైకల్యం వచ్చే అవకాశం ఉందని, కొంతమందికి కాళ్లలో, చేతులలో పుండ్లు వచ్చే అవకాశం ఉందని, కొంతమందికి పాదాలు కిందకి పడి పోయేలా వుండవచ్చు అని, కొంత మందికి వేళ్లు వంకర పోతాయి అని అన్నారు. కనుక తప్పనిసరిగా ప్రతి ఒక్కరు వారి వారి ఒంటి మీద ఉన్న మచ్చలను తెలుసుకుంటూ, పరీక్ష చేయించుకుంటే మంచిదని, ఏ మాత్రం అనుమానం గా వున్నా వెంటనే దగ్గరలోని ఆశాలకు గానీ, వైద్య సిబ్బందికి గానీ తెలియజేయాలని కోరారు. అవగాహన పెంచుకోవాలి. ఇప్పుడు చేసిన ప్రతిజ్ఞ లో అంశాలను నిరంతరం గుర్తు చేసుకుంటూ, మీ ఇంట్లో కానీ, భందువులలో గానీ స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే దగ్గరలోని వైద్య సిబ్బందికి తెలపాలని పాఠశాల హెడ్ మాస్టర్ భావ్ సింగ్ పిల్లలకు చెప్పారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఎ ఎన్ ఎం అరుణ, మల్లికా, ఎం ఎల్ ఎచ్ పి రేష్మా, హెడ్ మాస్టర్ బావ్ సింగ్, పాఠశాల టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విభాగం పనులపై ఐటిడిఎ పీఓ రాహుల్ సమీక్ష

**భద్రాచలం జనవరి 13 నవభూమి ప్రతినిధి:** గిరిజన గ్రామాలలో ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా జరుగుతున్న పనులు సంబంధిత ఇంజనీరింగ్ డీఈలు ఏఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత డీఈలు ఏఈలకు సూచించారు. గురువారం నాడు తన ఛాంబర్ లో ఇల్లందు సబ్ డివిజన్ ఇంజనీరింగ్ విభాగము డిఈ, ఏఈ లతో డివిజన్లో జరుగుతున్న పనుల పురోగతిపై ఆయన మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పనులు పెండింగ్లో లేకుండా ముఖ్యంగా కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ తప్పనిసరిగా నిర్మాణం పూర్తి కావాలని, అలాగే అడిషనల్ క్లాస్ రూములు, పాఠశాలల కాంపౌండ్ వాల్ పనులు పూర్తిస్థాయిలో జరగాలని, వైరాలో గిరిజన భవనం, పాఠశాల డార్మెటరీ నిర్మాణానికి సంబంధించిన పనులు ఫిబ్రవరి 20వ తేదీ నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని, పనుల పట్ల నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్ల చుట్టూ తిరగకుండా వేరే కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గుండాల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే సిబ్బంది నివాసగృహాల పనులు పూర్తయ్యేలా చూడాలని, గిరిజన గ్రామాలలో జరుగుతున్న రోడ్డు పనులు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం



పనులు మార్చి 31 నాటికి పూర్తి కావాలని అన్నారు. పనులు పూర్తయిన వెంటనే దానికి సంబంధించిన ఎంబీఏ రికార్డు వెంటనే కార్యాలయానికి అందజేయాలని, పురోగతిలో ఉన్న పనులు అన్ని పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు, అంగనవాడి సెంటర్ల మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డి ఈ రాజు, ఏ ఈ లు శ్రీకాంత్, హిమజ, విజయ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాలకు వడ్డెర సంఘం ఆర్థిక సహాయం

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 13:** గురువారం ఖమ్మం 3 టౌన్ పరిధిలో మరణించిన ఇరువురి వడ్డెర కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వేముల జంపన్న తల్లి వేముల వెంకటమ్మ అదేవిధంగా చల్లా శ్రీను తల్లి చల్లా వెంకమ్మ వయసు రిత్యా వచ్చిన అనారోగ్య కారణలతో గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న వడ్డెర సంఘ అధ్యక్ష కార్యదర్శులు గుంజా శీను, కూరాకుల మల్లికార్జున్ వారి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి వడ్డెర సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద దహన సంస్కారాల నిమిత్తం ఒక్క కుటుంబానికి 10,000 చొప్పున 20వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారితో పాటు వడ్డెర సంఘ సభ్యులు



పాల్గొన్నారు

## అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తా: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో, వివాహ వేడుకలు మరియు పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు

# పట్టపగలే పట్టణంలో దొంగల అలజడి




**పాల్వంచ ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధిలోని రాహుల్ గాంధీ నగర్ లో పట్టపగలే దొంగలు దొంగతనానికి ప్రయత్నించిన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. యాదాద్రి పవర్ ప్లాంట్ లోని ఫైర్ స్టేషన్లో ఫైర్ మాన్ గా ఎం నాగేశ్వర్ రావు విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఎప్పటి లాగే నాగేశ్వరావు విధులకు వెళ్ళాడు. ఇంట్లో ఎవరు లేరు అని గమనించిన ఓ దొంగ గురువారం గడ్డపారతో తాళం పగలగొట్టి దొంగతనానికి పాల్పడుతుండగా శబ్దాలు రావడంతో ఇంటి ఎదురుగా ఉన్న వ్యక్తులు ఏదో శబ్దం ఇంట్లో నుండి వస్తుందని గమనించి అరవడంతో దొంగ పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఇంటి యజమానికి ఫోన్ ద్వారా విషయం తెలుపటంతో నాగేశ్వరావు హుటా హుటిన పాల్వంచ కు చేరుకొని,పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా తులసి మొక్కలు నాటాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం జనవరి 13 నవభూమి ప్రతినిధి:** గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల ఆలయమును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం ఔషధ మొక్కలు అయిన తులసి మొక్కలను విరివిగా నాటాలని, అందుకోసం దేవస్థానం వారు సూచించిన ప్రదేశమును పరిశీలించారు. స్థానిక పంచాయతీ అధికారుల సహకారంతో తులసి మొక్కలను వేయాలని, పర్ణశాల ఆలయం ప్రక్కన గల దారి మొత్తం షాపులతో క్రిక్కిరిసినందున ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తగు విధమైన ప్రణాళికను తయారు చేయవలసినదిగా, ఆలయ రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా షాపులను వేరొక చోటకు మార్చు విధంగా సరైన ప్రణాళికలు సిద్ధం చేయవలసినదిగా పంచాయతీ మరియు దేవస్థానం అధికారులకు ఆదేశించారు. ఆలయం ఎదుట విప్ప పువ్వులు అమ్ముకునే వారి వద్ద ఆగి వారి నుండి వివరాలు తెలుసుకొని కొంత విప్ప పువ్వు కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుగా భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, దేవస్థాన ఈఈ, పంచాయతీ సెక్రెటరీ పర్ణశాల ఆలయ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు





# నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 19 మంది సభ్యులు లొంగుబాటు






**భద్రాచలం జనవరి 13 నవభూమి ప్రతినిధి:** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 19 మంది సభ్యులు జిల్లా పోలీసులు ఎదుట లొంగిపోవడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81 బెటాలియన్ అండ్ 41 బెటాలియన్ సి ఆర్ పి ఎఫ్ అధికారులు ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి ఆపరేషన్ చేయుట కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు పట్ల చూపిస్తున్న ఆదరణ గురించి తెలుసుకొని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని 19 మావోయిస్టు పార్టీ సభ్యులు ఈరోజు జిల్లా ఎస్పీ సమక్షంలో ఎదుట లొంగిపోవడం జరిగింది అని తెలిపారు. పైన సభ్యుల వివరాలు 1. నారోటి మనీష్ లోకేష్ ఆకాష్, బీవీ సీఎం అగ్రికల్చర్ టీం సౌత్ బస్టార్ డివిసి సభ్యుడు. 2. మడివి నంద, పి పీ సీఎం ఫస్ట్ బి ఎన్ సభ్యుడు. 3.మడి హెూండా, పి పి సి ఎం పి ఎల్ జి ఏ ఫస్ట్ బి ఎం సభ్యుడు. 4 మడివి హడమ బీజాపూర్ జిల్లా పి ఎం పి ఎల్ జి ఏ ఫస్ట్ బి ఎం సభ్యుడు. 5 మడకం దేవా సన్నాఫ్ సుక్కడా, నిమ్మలగూడెం ఆర్టిసి మలేషియా కమాండర్. 6 కలుమ అయితా, నిమ్మలగూడెం ఆర్టీసీ మలేషియా సభ్యుడు. 7.ఒడియం సమ్మయ్య సన్నాఫ్ చిన్నబి, కంచాల ఆర్పిసి మలేషియా సభ్యుడు. 8.కొడియం నగేష్, బీజాపూర్ జిల్లా కంచాల పిఆర్పి మిలీషియ సభ్యుడు. 9.సోడి హజాన్, పామిడి పిఎస్ బీజాపూర్ జిల్లా కంచాల పిఆర్పి మిలేషియా సభ్యుడు. 10. పోడియం అడుమా, కందాల పిఆర్పి మిలీషియల్ సభ్యుడు. 11. మడకం ఉందా, కందాల ఆర్టీసీ మిలీషా సభ్యుడు. 12 కుంజం మాస, కంచాల ఆర్పిసి మలేషియా సభ్యుడు. 13 నిర్గం సుక్కయ్య, కోటిపల్లి ఆర్టీసీ మిలీషియల్ సభ్యుడు. 14 మడివి ఇడుమయ్య, కొండపల్లి ఆర్టీసీ కొరియర్. 15 సల్వాం వెంకట్, పాలగూడెం ఆర్టీసీ మిలీషియ సభ్యుడు.16 సల్వాన్ శంకర్, పాలగూడం ఆర్టీసీ మిలీషా సభ్యుడు. 17. మడివి కోస సన్నపు, తట్మెట్ల ఆర్పిసి కమిటీ సభ్యుడు. 18. దీర్ఘ సోలా, సుకుమార్ జిల్లా ఆర్పిసి డాట్ మాస్ సభ్యుడు. 19 సోడి ఇడుమా కోమటిపల్లి ఆర్టీసీ దర్క్ మాస్ సభ్యుడు. వీరు గాక జనవరి నెలలో చర్లలో అజ్ఞాత మరియు లుంగిపోయిన మావోయిస్టు కుటుంబ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పోలీసులు కలిగే ప్రయోజనాలు ద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ధి పొందాలని కుటుంబ సభ్యులతో కలిసి జీవనం గడపాలని పోలీస్ అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు అప్పుడు 22 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు కొంతకాలంగా నిషేధం సిపిఐ మావోయిస్టు పార్టీ ఆదివాసి ప్రజల ఆదరణ నమ్మకం కోల్పోయి కాలం చెల్లిని సిద్ధాంతాలతో పాటు బలవంత వాసులు లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ ఏజెన్సీ ప్రాంతా అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసి ప్రజలను భయభ్రాతలు గురి చేస్తున్నారని విషయాన్నీ గ్రహించి పై తెలిపిన సభ్యులు పార్టీని వేడి ఈ రోజు పోలీసు ఎదుట లొంగిపోవడం జరిగిందని తెలిపారు. లొంగిపోయిన సాధారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని లేక స్వయంగా గాని తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నారు అధికారుల వద్ద గాని సంప్రదించాలని విద్యుత్ చేస్తున్నామని లొంగిపోయిన దళ సభ్యులకు జీవనాధిపతి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలు అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. గతంలో లొంగిపోయిన సభ్యులకు నాలుగు లక్షల చొప్పున చెక్కులు అందజేశారు .ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్లో ఉన్నతది అధికారులు పాల్గొన్నారు

# పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన

**పాల్వంచ ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ పట్టణంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న పెద్దమ్మతల్లి ఆలయాన్ని , శివాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అదేవిధంగా స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగిన బత్తుల అంజి సోదరుని కుమారుని వివాహానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన నవీన్ దంపతులను కేశవాపురంలోని వారి ఇంటి వద్ద ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ గాంధీ భవన్ లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు వెళ్తూ, మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన టీం ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, జారే ఆదినారాయణ తదితరులు ఉన్నారు









# ఘనంగా సరోజినీ నాయుడు జయంతి

### టీఎన్జీవో ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు



భద్రాచలం జనవరి 13 నవభూమి ప్రతినిధి: నేడు టిఎన్జీవోస్ ప్రెసిడెంట్. సెక్రెటరీ డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో 146వ సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రాన్ని సిద్ధించడంలో ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు స్వాతంత్ర ఫలాలు భారత పౌరులైన మనము అనుభవిస్తున్నామని తెలుపుతూ, మహిళా హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించిన వారిలో సరోజిని నాయుడు అగ్రగన్యులని తెలుపుతూ, ప్రతి ఒక్క భారతీయ పౌరుడు వారిని సందర్భోచితంగా మననం చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ శ్రీనివాస్ అంజిబాబు హరీష్ పాషా తదితరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# నర్సాపురం కాంప్లెక్స్‌లో ఉత్తమ పాఠశాల ఇదే

### ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు



భద్రాచలం జనవరి 13 నవభూమి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీకారం చుట్టిన బాలమేళ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం డివిజన్ నరసాపురం కాంప్లెక్స్ పరిధిలో ఉత్తమ పాఠశాలగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వైట్ నగరం అవార్డు అందుకుంది. జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన సూచనల మేరకు బాలమేళా రిసోర్స్ పర్సన్స్ టీం ఎంపిక చేసిన ఉత్తమ పాఠశాలగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వైట్ నగరం ప్రధానోపాధ్యాయుడు దశమ్ బాబును గురువారం నాడు కాంప్లెక్స్ స్థాయి బాల మేళ ముగింపు సమావేశములో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు చేతుల మీదుగా షీల్డ్, ప్రశంశ పత్రం. ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 24 పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ దుర్గారావు తో పాటు బాలమేళా రిసోర్స్ పర్సన్ టీం పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసిన కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి

కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కమిషనర్ కి శుభాకాంక్షలు తెలియజేసి..విధి నిర్వహణలో ప్రజలకు కొంపల్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు

# జమలాపురం పాఠశాలకు వాటర్ ప్యూర్‌పై గ్రీజర్ బహుకరణ

ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 13 : మండల పరిధిలోని జమలాపురం ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూర్ పై గ్రీజర్ ను జమలాపురం గ్రామానికి చెందిన మాజీ పోస్ట్ మాస్టర్ అల్లూరి సాయిబాను (భానుమతి) జ్ఞాపకార్థం వారి భర్త దేవాదాయ శాఖ మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి గురువారం పాఠశాల హెచ్ఎం నాగలంచ జ్యోతి శ్రీ కి అందజేశారు.ఈ సందర్భంగా విష్ణుమూర్తి మాట్లాడుతూ పదో తరగతిలో మొదటి స్థానం సంపాదించిన విద్యార్థికి 5 వేలు రూపాయలు,రెండో స్థానంలో పొసైన విద్యార్థికి 3 వేల రూపాయల నగదు ప్రోత్సాహకం అందిస్తానని విద్యార్థులకు తెలిపారు.తమ కుటుంబ సభ్యులకు విద్యపై ఉన్న మక్కువతో పాఠశాల విద్యార్థులకు వివిధ సందర్భాల్లో బహుమతులు అందించినట్లు తెలిపారు. విద్యార్థులంతా బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి పేరు తేవాలని కోరారు.హెచ్ఎం జ్యోతి శ్రీ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు గ్రామస్తులకు మంచి పేరు తేవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు పంపలేని పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువు తున్నారని గ్రామస్తులు ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించా లని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు వి బాలకృష్ణ,వి వత్సల దేవి,పద్మజ,తిరుమల,సుమలత,కె లక్ష్మి, గ్రామస్తులు మాజీ విఆర్ఓ కొల్లు గోపాల రావు,ఎల్వి నారాయణ రెడ్డి,శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.



# వడదెబ్బ నివారణకు ముందస్తు ప్రచార కార్యక్రమాలు

- పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల లక్ష్యం 100శాతం పూర్తి చేయాలి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి
- వైద్యధికారులకు సమీక్షా సమావేశంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్




కొత్తగూడెం ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి—రాబోయే వేసవి కాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బబారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. గురువారం ఐడిఓసి లో కలెక్టర్ జితేష్.వి.పాటిల్ అధ్యక్షతన జిల్లా లోని అన్ని ఆరోగ్యకేంద్రాలలో పనిచేయుచున్న వైద్యధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు,సిబ్బంది తమ తమ పరిధిలోని ఆసుపత్రులకు, పి.హెచ్.సి లకు సకాలంలో విధులకు హాజరు కావాలని సూచించారు.పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేపించే కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని, రాబోయే వేసవి కాలంలో వచ్చే వడదెబ్బబారిన పడిన వారికి తక్షణ చికిత్సలో భాగంగా అన్ని రకాల మందులు, ఓ.ఆర్.ఎస్ అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణీలను 12 వారాలు లోపు ఎం.సి. హెచ్ పోర్టల్ లో నమోదు చేయాలనీ,ఏదైనా ప్రమాదకరమైన వ్యాధులు ఉంటె గుర్తించి సకాలంలో పై స్థాయి ఆరోగ్య కేంద్రాన్ని పంపించి వైద్యం అందించాలని, మాతృ మరణాలను నియంత్రించాలి, ప్రతి ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు . ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రోత్సవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు గాను అవసరమైన యంత్ర పరికరాలు, సామాగ్రి, సిబ్బంది కి సంబంధించి పూర్తి నివేదికలు రేపు సాయంత్రం లోగా అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. భాస్కర్ నాయక్, డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డాక్టర్ సుకృత , సీహెచ్ . ఐ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ. ఎం.హెచ్. ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్పి చైతన్య , ఎన్.సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరున్, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన, డిప్యూటీ డెమో ఎం.డి .ఫైజ్ మోహి ఉద్దీన్ పాల్గొనారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రేరణ తరగతులు

ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 13: ఎర్రుపాలెం గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ మోటివేటర్ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో గురువారం పర్సనాలిటీ డెవలప్మెంట్ కెరియర్ గైడెన్స్ లపై ప్రేరణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని ఎలా పెంపొందించు కోవాలి అనే విషయంపై అవగాహన కల్పించారు.విద్యార్థులు చదువుతున్న కోర్సులకు అనుగుణంగా వారి స్కిల్స్ రూపొందించుకోవాలన్నారు.వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.విద్యార్థులు ఏ విధంగా చదవాలి,వారి ఆలోచన విధానాలు ఏ విధంగా ఉండాలి అనే దానిపై విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలతో చదివి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలన్నారు.ఎవరిని ఎక్కువ ప్రేమించాలి,ఎవరికి దూరంగా ఉండాలి, అనే అంశాలను వివరించారు.ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి ఉన్నత స్థానాల్లో ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చావా జ్యోతి,పరమేశ్వరి,తదితర ఉపాధ్యా యులు పేరెంట్స్ కమిటీ సభ్యులు పొట్ట పింజర చిట్టిబాబు,కోట రమేష్, బాబురావు,ముత్యాలరావు,విద్యార్థులు పాల్గొన్నారు



# బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు

నాగారం,ఫిబ్రవరి13, (నవభూమి న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రా పేరుకు మాత్రమే అన్నట్టుగా నడుస్తోంది. నిజం మీరు చదివింది సత్యమే... చెరువులను ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ల స్థలాలను ఆక్రమించి భవనాలు నిర్మిస్తే వెంటనే కూల్చేస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హీరో లెవెల్లో ఇంటర్వ్యూలు ఇచ్చిన అది పేదవారికి మాత్రమే వర్తించినట్టు అనిపిస్తుంది. ఎందుకంటే భూ ఆక్రమణ దారులు కరెన్సీ కట్టలు విసురుతుంటే మున్సిపాలిటీ ఇరిగేషన్ అధికారులు అవి ఏరుకునే పనిలో ఉన్నారేమో తెలియదు కానీ, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు ఆక్రమణలకు అదేనండి భూతల్లిని చెరబట్టిన వారికి వత్తాసు పలుకుతూ ఎఫ్ టి ఎల్ పరిధిలోని భూమిని అక్రమంగా ఆక్రమించిన వారికే సహాయ సహకారాలు అందిస్తున్నారు అనే ఆరోపణలు భారీ ఎత్తున వినిపిస్తున్నాయి. ఇదే చెరువును ఎఫ్.టి.ఎల్ జోన్ లో ఉన్న భూమిని ఆక్రమించి ఏకంగా నాలుగు డూప్లెక్స్ భవనాలను నిర్మించిన ఇదే సమయంలో కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం అసలు ఆ పనికి పూనుకోకపోవడం విడ్డూరం..

# 17న కేసీఆర్ పుట్టినరోజున వృక్షార్చన కార్యక్రమం

## పోస్టర్ విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



**భద్రాచలం జనవరి 13 నవభూమి ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి, అపర భగీరథులు, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఫిబ్రవరి 17న తెలంగాణ రాష్ట్రంలో హరితసేన ఆధ్వర్యంలో వృక్షార్చన కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్క గులాబీ సైనికుడు కేసీఆర్ అభిమానులు ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలని తెలంగాణని హరితవనం గా మార్చాలని రేగా కాంతారావు పిలుపునిచ్చారు. వృక్షార్షన వాల్ పోస్టర్లను స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, హరితసేన నియోజకవర్గ నాయకులు కీసర యువరాజు నాయకుల గుంజ ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, రోహిత్ పాషా,లంకపల్లి విశ్వనాద్ తదితరులు పాల్గొన్నారు

# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**చంద్రుగొండ ఫిబ్రవరి 13 నవభూమి:** చంద్రుగొండ మండలం లో బెండలపాడు గ్రామ లో జరుగుతున్న సమ్మక్క సారలమ్మల జాతర మహోత్సవంలో అశ్వారావుపేట మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరావు ని శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామస్తులతో ఆత్మీయంగా మాట్లాడుతూ ఫోటోలు దిగుతూ సమయం గడిపారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దారా బాబు, ప్రధాన కార్యదర్శి సంగోండి రాఘవులు, మాజీ వైస్ ఎంపీపీ నరకుల్ల సత్యనారాయణ, నల్లమోతు వెంకట నారాయణ, మేడా మోహన్ రావు, సూరా వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, రామరాజు, పండ్ల అంజన్ రావు, పుసం వెంకటేశ్వర్లు, గూగులోతు రమేష్, నరకుల్ల వాసు, కేలోతు శ్రీనివాస్ నాయక్, కెల్లం వెంకటేశ్వర్లు, వంకాయలపాటి బాబురావు, యువ నాయకులు శ్రవణ్, బాదుషా, యాకుబ్ పాషా, బుల్లియ్య, కృష్ణ, శ్రీను, తేజవత్ వెంకన్న, కెక్కర్ల వెంకన్న, రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ నియంత్రిక కాపర్ దొంగలపై కేసు నమోదు

**జూలూరుపాడు, ఫిబ్రవరి 13 (నవభూమి ప్రతినిధి)** పొలాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రికలలో కాపర్ వైరు ను దొంగల మాయం చేస్తున్నారు.వివరాలలోకి వెళితే గుండిపుడి రెవెన్యూ గ్రామం వెంగన్నపాలెం గ్రామ శివారులో గల పోతురాజు జకరయ్య వ్యవసాయ క్షేత్రంలో గల విద్యుత్ నియంత్రికలో రాగి వైరును గుర్తు తెలియని వ్యక్తులు బుధ వారం రాత్రి దొంగిలించారు. ఇట్టి విషయమై స్థానిక మండల విద్యుత్ శాఖ అధికారి సోమనపల్లి సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కనకపుడి దయానంద్ తెలిపారు

# ధైర్యంగా ఉండు, అండగా మేముంటామన్న చేయూత ట్రస్ట్ సభ్యులు

## ■ డయాలసిస్ పేషెంట్‌కు చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయం

**బూర్గంపాడు ఫిబ్రవరి 13 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలోని వేపలగడ్డ పంచాయతీ కొమ్ము నగిరి పేట గ్రామంలో కిడ్నీ సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న డయాలసిస్ పేషెంట్ బాడిష బాలకృష్ణ అనే రోగికి మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ గురువారం 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గత మూడు సంవత్సరాల నుండి కిడ్నీలు రెండు పనిచేయకుండా ఉండటంతో వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయిస్తూ జీవితాన్ని నెట్టుకొస్తున్నాడని. అప్పులు చేసి లక్షల రూపాయలు వైద్యం చేయించిన పూర్తిస్థాయిలో జబ్బు తగ్గకపోవడంతో ఒక్కొక్క సందర్భంలో కనీసం డయాలసిస్ చేయించటానికి ఆటోకి డబ్బులు లేని పరిస్థితిలో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తు గడిపిన రోజులు ఉన్నాయని బాధితుడి భార్య నాగేశ్వరి కన్నీరు పెట్టుకుంటూ పెట్టుకుంటూ విలపించారు. ఇద్దరు పిల్లలను హాస్టల్లో చదివిస్తూ తన భర్తకు సేవలు చేసుకుంటూ కాలం గడుపుతూ ఆపన్న హస్తంకోసం ఎదురుచూస్తున్న తరుణంలో బంజర్ గ్రామానికి చెందిన చేయూత ట్రస్టు దృష్టికి సమాచారం అందగానే మానవత్వంతో చేయుత ట్రస్ట్ ముందు అడుగులు వేసి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా చేయూత ట్రస్ట్ వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపటానికి విద్య వైద్య రంగాలను ఎంచుకొని తమకే చేతనైన సహాయం అందిస్తూ తెలిసిన వారి చేత కూడా సహాయం



అందించే విధంగా కృషి చేస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలబడుతూ చేయూత అడుగులు వేస్తుందని అన్నారు. ట్రస్టులో ఉన్నవారు మంచి మానవత విలువలతో కూడిన ఉండటం నిరుపేద కుటుంబాల ఆదుకోవడంలో అందరి సహకారం మెండుగా ఉండటం ట్రస్ట్ సేవలు గ్రామం నుండి మండలం, జిల్లా వరకు కొనసాగించటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తిలో ఉన్నటువంటి మానవతా విలువలు పలువురికి సహాయం చేయాలనే తపన వెలుగులోకి తీసుకొచ్చేందుకు చేయూత ట్రస్ట్ ఆదర్శంగా నిలబడుతుందన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, గౌరవాధ్యక్షులు (కెవి) కె.వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, సభ్యులు కె. చిన్న నాగిరెడ్డి, కే. వెంకట్ రెడ్డి, సెనగ మల్లేశ్వరరావు, సోము ఆదిరెడ్డి, బెజ్జం వెంకటరామిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు

## ■ పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 13:** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల కట్టడికి తీసుకుంటున్న ప్రత్యేక చర్యలలో భాగంగా వేగాన్ని నియంత్రించేందుకు150 సోలార్ బ్లీంకింగ్ బారికేడ్స్, అదేవిధంగా పోలీస్ శాఖలో ఎవిడెన్స్ ఆధారిత పోలీసింగ్ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్‌లను అందజేశారు. 10 డిజిటల్ కెమెరాలు, 27 బ్రీత్ ఎనలైజర్, 60 కంప్యూటర్ ట్యాబ్‌లు, 02 స్పీడ్ లేజర్ గన్స్, ఇతర పరికరాల తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్లో అందుబాటులో తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణకు సోలార్ బ్లింకింగ్ బారికేడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు నిరంతరం డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాని



పోలీస్ అధికారులకు ఆదేశించిట్లు తెలిపారు. తప్పు చేసిన వారు చట్టం నుండి తప్పించుకోకుండా పోలీస్ శాఖలో ఎవిడెన్స్ ఆధారిత పోలీసింగ్ లో భాగంగా కేసుల విచారణ, డయల్ 100 కాల్స్ స్పందనతో పాటు వీడియో, ఫోటోగ్రాఫీ ఎవిడెన్స్ వచ్చే విధంగా ప్రతి పోలీస్ స్టేషన్ కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్ లు అంజేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా వేసేందుకు డిజిటల్ కెమెరాలు ఉపయోగించాలని పోలీస్ అధికారులు సూచించారు. రహదారులపై వేగంగా దూసుకెళ్తున వాహనాలను కట్టడి చేసేందుకు స్పీడ్ లేజర్ గన్స్ ను ఖమ్మం రూరల్ , వైరా డివిజన్ ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీటు బెల్టు ధరించాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తూ..అసాంఘిక కార్యాకాలపాలు, నేరాల నియంత్రణ, సైబర్ నేరాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల కట్టడికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా తులసి మొక్కలు నాటాలి



**కొత్తగూడెం ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల ఆలయమును గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం ఔషధ మొక్కలు, తులసి మొక్కలను విరివిగా నాటాలని, అందుకోసం దేవస్థానం వారు సూచించిన ప్రదేశమును పరిశీలించారు. స్థానిక పంచాయతీ అధికారుల సహకారంతో తులసి మొక్కలను వేయాలని,పర్ణశాల ఆలయం ప్రక్కన గల దారి మొత్తం షాపులతో క్రిక్కిరిసినందున ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తగు విధమైన ప్రణాళికను తయారు చేయవలసినదిగా, ఆలయ రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా షాపులను వేరొక చోటకు మార్చు విధంగా సరైన ప్రణాళికలు సిద్ధం చేయవలసినదిగా పంచాయతీ, దేవస్థానం అధికారులకు ఆదేశించారు.ఆలయం ఎదుట విప్ప పువ్వులు అమ్ముకునే వారి వద్ద ఆగి వారి నుండి వివరాలు తెలుసుకొని కొంత విప్ప పువ్వు కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, దేవస్థాన ఈ ఈ, పంచాయతీ సెక్రెటరీ పర్ణశాల ఆలయ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ యువ నేత తుమ్మల యుగంధర్







**ఖమ్మం నగరం, నవభూమి, ఫిబ్రవరి 13:** ఖమ్మం కాల్వవొడ్డు మున్నేరు ప్రాంతంలో గల శ్రీశ్రీశ్రీ రేణక ఎల్లమ్మ దేవస్థానంలో పూజారి ఉప్పిస్వామి చౌదరి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సమ్మక్క-సారక్క మినీ జాతర మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గద్దెపైకెక్కిన వనదేవతమూర్తులు సమ్మక్క- సారక్క లను తొలుత జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దర్శించుకుని అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క సారక్క మినీ జాతరలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ యువనాయకులు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. సుమారుగా 3000 మంది భక్తులు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాళ్ళ%శీ% సతీష్, మాటేటి రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులను శాలువాలతో సత్కరించారు

## మట్టూరి భద్రయ్య, సీతారత్నమ్మ కర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కొండబాల

**కల్లూరు, నవభూమి, ఫిబ్రవరి 13:** కల్లూరు మండలం లింగాల గ్రామంలో ఇటీవల సిపిఎం జిల్లా నాయకులు మట్టూరి భద్రయ్య, మట్టూరి సీతారత్నం మరణించగా, గురువారం వారి పెద్ద ఖర్మ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరావులు హాజరై, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, కట్టా కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు



# 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి

- సింగరేణి సీఎండీ బలరాం గనుల బాట
- కార్మిక చైతన్య యాత్ర పేరిట కార్మికులతో మమేకం
- అటెండెన్స్ వేసుకున్నాక డ్యూటీ కి దుమ్మా కొడితే ఉపేక్షించేది లేదు సీఎండీ బలరాం







**కొత్తగూడెం ఫిబ్రవరి 13 (జమీల్ అహ్మద్ /నవభూమి ప్రతినిధి):** సింగరేణి లో రక్షణతో కూడిన ఉత్పత్తి పెంచాలని హితబోధ.నాణ్యతకు పెద్దపీట వేయాలని స్పష్టీకరణ. యంత్రాల పనిగంటలు పెంచాలని ఆదేశాలు.మహిళా శక్తిని సద్వినియోగం చేసుకుంటామంటూ ప్రకటన. మస్టర్ పడి బయట తిరిగితే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు. గైర్హాజరీ చేస్తే ఉపేక్షించబోమని వార్నింగ్.తొలిసారి గనుల దారి పట్టారు సీఎండీ బలరాం. ఆయన పర్యటన సాగిందిలా. శ్రీరాంపూర్ ఏరియాలో బుధవారం ఉదయం 8 గంటలకు ఆర్కే 7 ఇంక్లైన్, ఉదయం 9.40 గంటలకు ఆర్కే న్యూ టెక్, ఉదయం 10.04 గంటలకు ఆర్కే 6 ఇంక్లైన్, ఉదయం 10.15 గంటలకు ఆర్కే 5 ఇంక్లైన్, ఉదయం 10.51 గంటలకు ఎస్సార్పీ సీహెచ్పీ, ఉదయం 11.15 గంటలకు శ్రీరాంపూర్ ఓసీ, మధ్యాహ్నం 12.13 గంటలకు ఆర్కే న్యూటెక్ భూ గర్భ గని సందర్శన. మందమర్రి లో మధ్యాహ్నం 3.51 గంటలకు కేకే-5 ఇంక్లైన్,

**సాయంత్రం 4.57 గంటలకు కాసిపేట గని,**

సాయంత్రం 5.41 గంటలకు కాసిపేట -2 ఇంక్లైన్, సాయంత్రం 6.49 గంటలకు కేకే ఓసీ, సాయంత్రం 7.34 గంటలకు మందమర్రి జీఎం కార్యాలయం సందర్శన, రాత్రి 8.25 గంటలకు శాంతిఖని గని,బెల్లంపల్లి ఏరియాలో రాత్రి 9.50 గంటలకు గోలేటి సీహెచ్ పీ, రాత్రి 11.35 గంటలకు ఖైరిగూడ ఉపరితల గని, అర్ధరాత్రి 12.25 గంటలకు ఖైరిగూడ ఉపరితల గని సీఎండీ వద్ద మొక్కలు నాటారు. శ్రీరాంపూర్ ఏరియాలో గురువారం ఉదయం 7.45 గంటలకు ఇందారం ఉపరితల గని, ఇందారం 1ఏ భూగర్భ గని,ఉదయం 9.35 గంటలకు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్,



రామగుండం -1 ఏరియాలో ఉదయం 10.30 గంటలకు జీడీకే-11 ఇంక్లైన్, రామగుండం -2 ఏరియా మధ్యాహ్నం 12.15 గంటలకు ఆర్జీ ఓసీ-3 ఉపరితల గని, రామగుండం -1 ఏరియాలో మధ్యాహ్నం 2.20 గంటలకు జీడీకే -ఓసీ-5 ఇంక్లైన్, మధ్యాహ్నం 3.10 గంటలకు ఆర్జీ-1 జీఎం కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రామగుండం-3 ఏరియాలో సాయంత్రం 5 గంటలకు ఆర్జీ ఓసీ-1 గని సందర్శించారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇలా కార్మికులతో మమేకం అవ్వడం, గనుల బాట పట్టడం ఇదే తొలి సారి.సీఎండీ బలరాం ఇలా తొలిసారి కార్మిక కార్మికుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఉత్పత్తిని పెంచేలా వారిని ప్రోత్సహిస్తున్నారు. భద్రతతో కూడిన ఉత్పత్తి చేయాలని సూచిస్తున్నారు. కార్మిక వాడల్లో పర్యటిస్తున్నారు. ఇలా చైర్మన్ తమ వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం పట్ల కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. రామగుండం 11 ఇంక్లైన్, ఓసీ 5 ఉద్యోగులతో సీఎండీ %%'%ం% ముఖి,ఆర్జి2 ఏరియా ,ఓసీపీ 3 కృషి భవన్ లో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. సీఎండీ తో పాటు డైరెక్టర్ లు ఎల్వీ. సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు ఇతర అధికారులున్నారు.

# జర్నలిస్టు కుమార్తె వివాహానికి హాజరైన ప్రముఖులు

- వధువరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే, సీపీఎం నేతలు





**కారేపల్లి, నవభూమి,ఫిబ్రవరి13 :** కారేపల్లి మండల మన తెలంగాణ జర్నలిస్టు కొత్తూరి శ్రీనివాసరావు కుమార్తె లావణ్య లహరి వివాహ వేడుక ఖమ్మంలో జరిగింది. ఈ వివాహ వేడుకకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వధువరులకు మంత్రి పొంగులేటి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, కొండబోయిన ఉమావతి, కే నరేంద్ర, రేగళ్ల మంగయ్య, సొసైటీ డైరెక్టర్ కొత్తూరు రామారావు, కాటేపల్లి నవీన్, టీఎస్‌యుటిఎఫ్ నాయకులు వీరబాబు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, నర్సింగ్ శ్రీనివాసరావు, బానోత్ రాంమ్మూర్తి,నాగండ్ల జగన్, ఎండీ.యాకూబ్‌అలీ, బోల్ల రమేష్, గుగులోత్ మంగ్యా, తొగరు శ్రీను తదితరులు ఉన్నారు

# బాధ్యతలు స్వీకరించిన కమ్మ సంఘం

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 13:** ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహజన సంఘం నూతన కమిటీ గురువారం బాధ్యతలు స్వీకరించింది. సంఘ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు తీసుకున్నారు. తర్వాత సంఘం చేపట్టబోయే కార్యక్రమంల గురించి చర్చించారు. అందరి సహకారంతో కార్యక్రమంలు చేపట్టాలని నిర్ణయించారు

## బత్తుల పుల్లమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న లింగాల



**ఎర్రుపాలెం, నవభూమి, ఫిబ్రవరి 13:** మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామానికి చెందిన బత్తుల పుల్లారావు సతీమణి బత్తుల పుల్లమ్మ దశదినకర్మ సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుల్లారావును పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి శీలం కవిత,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు కొండపాటి సాంబశివరావు, మాజీ కౌన్సిలర్ ఎన్నంశెట్టి అప్పారావు,సీనియర్ నాయకులు నాగలంచ రామారావు,ఎర్రుపాలెం,మధిర బిఆర్ఎస్ పార్టీ వివిధ హెూదాల్లో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## సిద్ధంశెట్టి లాలయ్య సతీమణి ఆకస్మిక మృతి



**జూలూరుపాడు, ఫిబ్రవరి 13 (నవభూమి ప్రతినిధి)** స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో సుదీర్ఘకాలం పాటు కార్యాలయ సబార్డినేట్ అటెండర్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొంది మండల కేంద్రంలో స్థిరపడిన సిద్ధంశెట్టి లాలయ్య సతీమణి పుల్లమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున స్వర్గస్తులయ్యారు. సమాచారం అందుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పుల్లమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆయన తో పాటు వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు,సూరారం మాజీ సర్పంచ్ చింతా జగన్నాథం,కొమ్మినేని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు

## బ్యాలెట్ పేపర్ ముద్రణకు 17 లోపు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఫిబ్రవరి13:** ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిమిత్తం బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గల ప్రింటింగ్ ప్రెస్ వారు ఫిబ్రవరి 17 లోపు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు -2025 నిమిత్తం బ్యాలెట్ పేపర్ ముద్రణ చేయుటకు ఆసక్తి కలిగిన ప్రింటింగ్ ప్రెస్ షాప్ వివరాలు, రోజు వారి ముద్రణ సామర్థ్య వివరాలతో ఫిబ్రవరి 17 మధ్యాహ్నం 2.00 గంటల లోపు ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం నందు సీల్డ్ కొటేషన్ లు సమర్పించి, ఫిబ్రవరి 19న సాయంత్రం 4.00 గంటలకు జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా ముద్రణ ధరలు ఫైనల్ చేసే సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# కెసిఆర్ కేటీఆర్ కుటుంబం కుల గణనలో పాల్గొనాలి

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు
- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి వెల్లడి
- బాలాజీ ఫౌండేషన్ సేవల అభినందనీయం
- కొండ వనమాలలో మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించిన మంత్రి





**కొణిజర్ల, నవభూమి ఫిబ్రవరి13:** రెండో విడతలో జరగనున్న కుల గణన సర్వేలో మాజీ ముఖ్యమంత్రి శవర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు తోపాటు మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావులు పాల్గొనాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి హితవు పలికారు. మండల పరిధిలోని కొండల గ్రామంలో వత్సవాయి వెంకయ్య సీతారావమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు వత్సవాయి రవి బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎవరు అభద్రతా భావానికి లోన్ కావద్దని ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు తాగునీరు అందిస్తామని చెప్పి ఒక లక్షా 38 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసినప్పటికీ 60 శాతం మందికి కూడా మంచిని అందించలేదనే విషయం తమ సర్వేల స్పష్టమైందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు పెండింగ్లో ఉన్న బోనస్ డబ్బులను మూడు నాలుగు రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని రబీలో సన్న వడ్లు పండించే రైతులకు కూడా మద్దతు ధరతో పాటు రూ 500 యలు బోనస్ ఇస్తామని స్పష్టం చేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మాళోతు రామదాస్ నాయక్, మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు మాజీ ఎంపీపీ గోసు మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త బాలేష్ బాలాజీ ఫౌండేషన్ అధినేత వత్సవాయి రవి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రాయల పుల్లయ్య గుండ్ల కోటేశ్వరరావు చల్లగుండ్ల, నారాయణ రావు, సురేష్ తదితరులు పాల్గొన్నవారు.

# మెరుగైన వైద్యం అందించాలి

- 24 గంటలు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండాలి
- చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- డయాలసిస్ పట్ల గిరిజనుల హర్షం



**కొత్తగూడెం ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. గురువారం చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు.ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ ఆసుపత్రిలో మందులు అందించే గది,రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్,గర్భిణీ స్త్రీల వార్డ్,స్టోర్ రూమ్ ను పరిశీలించారు.ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపడుతున్న డయాలసిస్ సెంటర్ పనులను ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు.5 డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు పనులను పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు,సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో త్రీఫేస్ విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీ ఎస్ ఎం ఐ డి సి డిఈ ను ఆదేశించారు.కలెక్టర్ స్థానికులతో మాట్లాడారు వారు గిరిజనులు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో డయాలసిస్ సేవలను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సందర్భంగా స్థానికులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దంత వైద్యులు ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం అందించడానికి తగిన పరికరాలు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చుట్టుపక్కల గ్రామాల్లో సికి సెల్ ఎనిమియా, తల సేమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారు రక్తం మార్పిడి చేయించుకొనుటకు భద్రాచలం వెళ్లవలసి వస్తుందని, కావున రోగులకు ఇబ్బంది కలగకుండా బ్లడ్ బ్యాంకును ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి కావలసిన సామాగ్రి కి సంబంధించిన ప్రతిపాదనలు పంపవలసిందిగా అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందువలన ఎన్నికల అనంతరం ప్రతిపాదనలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఓ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ సాయి వర్ధన్,డాక్టర్లు కాంత్, జగన్, డయాలసిస్ ఆపరేషన్ మేనేజర్ భాస్కర్, టి ఎస్ ఎం ఐ టి సి ఇంజనీర్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమర్థవంతమైన పరిపాలనతో నగరంలో మెరుగైన సేవలు అందించాలి

**(1 వ పేజీ తరువాయి)** భారీగా జరిమానాలు విధించాలని, ఈ జరిమానా వార్తలను పత్రికలలో ప్రచురించాలని, అనుమతులు జారీ చేసే సమయంలోనే దరఖాస్తుదారులకు ఈ అంశాలను తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోడ్డు మీడియన్ దగ్గర మట్టి కుప్పలు తొలగించాలని, నగరంలో స్ట్రీట్ లైట్స్ పని తీరు మానిటర్ చేయాలని అన్నారు. ప్రజలకు సేవ చేసే భావన ఉంటేనే జిల్లాలో ఉండాలని, నగరంలో పారదర్శకంగా సమర్థవంతమైన పాలన అందించాలని, రూల్స్ ను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తే వేటు తప్పదని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తనకు పని కంటే ఎవరు ముఖ్యం కాదని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి మునిసిపల్ కమీషనర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత సమీక్షలో తీసుకున్న నిర్ణయాల మేరకు ప్రతి డివిజన్ కు పారిశుధ్య ప్రణాళిక, కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డివిజన్ల వారీగా ఖాళీ స్థలాల జాబితా తయారు చేసి చెత్త వేయకుండా ఓనర్లకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి షాపింగ్ మాల్స్ లో ర్యాంప్ ఏర్పాటు పూర్తి కావాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, ఎస్.ఈ. వి. రంజిత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్రిష్ణాలాల్, ఏ.సి.పి. వసుంధర, ఉద్యానవన శాఖ అధికారిణి రాధిక, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, ఇన్చార్జి డిసిపి రాజ్ కుమార్, ట్రాఫిక్ ఎస్.ఐ. రవి, మెప్మా పి.డి. మహేందర్, టి.ఎం.సి. సుజాత, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఇంజినీరింగ్, తదితరులు, పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పముల తో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి మంత్రపుష్పం నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు చేతన ఫౌండేషన్ వీల్ చైర్స్ వితరణ



**కారేపల్లి, నవభూమి ఫిబ్రవరి 13:** కారేపల్లి మండలం వివిధ పాఠశాలల చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు చేతన ఫౌండషన్ వీల్ చైర్స్ అందజేసింది. గురువారం ఖమ్మం లో జరిగిన కార్యక్రమంలో గాంధీనగర్, గేట్ కారేపల్లి, మాదారం, కోమాట్లగూడెం, సంద్రాలగూడెం గ్రామాలకు చెందిన షేక్ జ్కెన, కొర్ర అమ్ము, యాదళ్లపల్లి సాన్వి, జగటి స్రవంతి, మూతి ప్రవళిక లకు చేతన ఫౌండేషన్ ఫౌండర్ రవి వెనిగల్ల, టాస్క్‌ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు చేతుల మీదుగా అందచేశారు. పేదలకు, దివ్యాంగులకు ఛేతన ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఎస్సై పుష్పాల రామారావు అభినందించారు. బాధితుల గురించి తెల్పటమే తక్షణమే స్పందించి వీల్ చైర్స్ అందజేయటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమములో వెంకటలక్ష్మి, చేతన ఫౌండేషన్ సభ్యులు నవీన్, రషీద్, ముత్తినేని సురేష్ పాల్గొన్నారు.

# బాచ్‌పల్లి ప్రభుత్వ పాఠశాలో అదనపు తరగతుల నిర్మాణాల కోసం సర్వే నిర్వహించిన అధికారులు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి ప్రభుత్వ పాఠశాల అదనపు క్లాస్ రూమ్ లో నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించడం కోసం రెవెన్యూ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఆధ్వర్యంలో జాయింట్ సర్వేప్రజాస్తులు కాపాడటమే కాకుండా పేద మధ్యతరగతి ప్రజలు చదువుకుని స్కూలు భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని అడిషనల్ కలెక్టర్ పలుమార్లు కలిసి విన్నవించిన ఫలితమే ప్రభుత్వ స్థలం కేటాయించడం కోసం సర్వే చేయడం జరిగింది, సర్వే సందర్భంగా ఎమ్మార్వోవాటర్ వర్క్స్ విద్యాశాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది,బాచుపల్లి, ప్రభుత్వ స్కూల్ నందు అదనపు తరగతుల కోసం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కొరకు సర్వే చేయడానికి ఉత్తర్వులు ఇచ్చిన అడిషనల్ కలెక్టర్..

# విద్యను ఆధునీకరించేందుకు, దివ్యాంగుల జీవితాన్ని మెరుగుపరచేందుకు

## చేతన ఫౌండేషన్ విశేష సేవలు

## చేతన ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ వెనిగళ్ళ రవి కుమార్

**ఖమ్మం ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ భారతి కళ్యాణ మండపం ప్రాంగణంలో గురువారం జరిగిన కార్యక్రమంలో 50 ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ టీవీలు, పది మంది వికలాంగులకు వీల్ చైర్లను చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్, సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయులు, యువజన నాయకులు తుమ్మల యుగంధర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ డిజిటల్ టీవీలు విద్యార్థులకు ఆధునిక విద్యను చేరువ చేసేలా, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతిలో భాగంగా విద్యార్థులకు స్కూల్ బల్లలు, బ్యాగులు, పరీక్ష సామాగ్రి, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆన్లైన్ బోధన కొరకు లాప్ టాప్స్ చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో అందించామన్నారు. దివ్యాంగులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్, కృత్రిమ పాదాలను పంపిణీ చేశామన్నారు. వీల్ చైర్ల సహాయంతో అవసరమైన వారికి జీవితాన్ని మరింత సులభతరం చేయడం మా లక్ష్యం అని అన్నారు. చేతన ఫౌండేషన్ ఈ విధంగా సమాజానికి సేవలు అందిస్తూ, విద్య, ఆరోగ్య పరంగా అండగా నిలిచేలా తన కృషిని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు వెనిగళ్ళ అనిల్ కుమార్, కార్యదర్శి పసుమర్తి రంగారావు, దొడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, షేక్ రషీద్, తుమ్మలపల్లి ప్రసాద్, మాదినేని నరసింహారావు, దొడ్డపనేని కృష్ణారావు, నూతనంగా ఎన్నిక కాబడిన ఖమ్మం జిల్లా కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు కొల్లు రఘు, ప్రధాన కార్యదర్శి చావా రాము, మాజీ జిల్లా అధ్యక్షులు వేజెళ్ళ సురేష్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు














# నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో పర్యటించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 13:** చెల్లెమ్మా టీ ఇవ్వు.... త్వరగా పట్టుకురా... చాలా బాగా పెట్టావ్ రా టీ. నీ వ్యాపారంలో అంతా శుభమే జరగాలని కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బెస్ట్ టీ" షాప్ ను గురువారం మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడిని అతని భార్యను అభినందించారు. చెల్లెమ్మా టీ ఇవ్వు అంటూ టీ తాగుతూ కాసేపు వారితో సరదాగా ముచ్చటించారు. పర్యటనలో భాగంగా పాలడుగు పూర్ణచందర్ రావు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. భైరవునిపల్లిలో గొల్ల శ్రీను భార్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చెన్నారంలో చింతనిప్పు సైదులు కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కూసుమంచి మండలంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణ పనులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. కరాటే వేణు కు మంత్రి పొంగులేటి అభినందన, ఇటీవల హైదరాబాద్ లో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో విజేతగా నిలిచిన ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ వేణు ను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఆయన క్యాంప్ కార్యాలయంలో గురువారం కరాటే వేణుని శాలువతో ఘనంగా సత్కరించారు. తుళ్లూరు బ్రహ్మయ్యకు మంత్రి పొంగులేటి జన్మదిన శుభాకాంక్షలు డీసీసీబీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పూల మొక్క ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో బ్రహ్మయ్య మరిన్ని రాజకీయ పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.









## కొన్ని రోజులు చికెన్ తినవద్దు.. తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ





**హైదరాబాద్, ఫిబ్రవరి 13, నవభూమి ప్రతినిధి–** కోళ్లకు సోకుతున్న వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించిన తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సూచించింది ఇప్పటికే ఈ వ్యాధి తెలంగాణ, ఏపీలకు వ్యాపించినట్లు సమాచారం. ప్రభుత్వం సాంస్కృత శాఖ ద్వారా అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ అన్నారు కరోనా వైరస్ లో ప్రచారం ఈసారైనా ప్రచారం ఎక్కువ చేర్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని కళాబృందల ద్వారా ప్రచారం చేయవలసిన అవసరం ఉందని ఆయన ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు

## అవినాష్ కామర్స్ కాలేజ్ యాజమాన్యంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్‌కు పిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, నవభూమి ప్రతినిధి–** అవినాష్ కాలేజ్ ల పై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ పిర్యాదు చేసారు, నిబంధనలకు విరుద్ధంగా కాలేజ్ నడుపుతూ, విద్యార్థుల,తల్లిదండ్రులపై, ప్రయివేటు సైన్యంను (బౌన్సర్స్)ను ఏర్పాటు చేసుకొని దౌర్జనానికి దిగుతున్నారు, ఆర్థిక ఇబ్బందుల వలన ఫీజు కట్టని విద్యార్థులను ఇంటర్నల్ ఎక్సమ్స్ రాయనివ్వకుండా ఫీజులను కట్టడానికి ఏమాత్రం సమయం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు, అదేకాకుండా తల్లిదండ్రులను మీ పిల్లల భవిష్యత్ మా చేతులల్ల ఉంది జాగ్రత్త అని బెదిరింపులకు దిగుతున్నారు, సమస్యను పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ హైదరాబాద్ గారికి పిర్యాదు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం,గణపతి బిక్కు మహరాజ్, ఆజాద్ సోషల్ జస్టిస్ పార్టీ వ్యవస్థపక అధ్యక్షులు, ఎర్ర శ్రీవారి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం,పాల్గొన్నారు

## ప్రజా శ్రేయస్సే నా లక్ష్యం: కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ తన రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలు,వినతి పత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ప్రజా సంక్షేమం కోసం, ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. నియోజవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.. ఇది ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల మేలుకోలే ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు



# జిల్లాలో కలెక్టర్ సుడిగాలి పర్యటన








**కొత్తగూడెం ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా పాత కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ 1 రిటర్నింగ్,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం భద్రాచలం పర్ణశాల సందర్శించారు. ఆలయ ప్రాంగణం మొత్తం ఔషధ మొక్కలు, తులసి మొక్కలు నాటాలని సూచించారు. పర్ణశాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలతో మాట్లాడారు. అక్కడినుండి చర్ల చేరుకొని చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి ఆసుపత్రి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సేవలు ఎలా అందుతున్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు.చర్ల మండలం చింతకుంట, మొగళ్లపల్లి ఇసుక రీచ్ లను పరిశీలించారు.

స్టాక్ రిజిస్టర్లు,స్టాక్ పాయింట్ పరిశీలించారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విరామం లేకుండా పర్యటించిన కలెక్టర్ కలెక్టరేట్లో వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్యకేంద్రాలలో వైద్యాధికారులు సకాలంలో విధులకు హాజరుకావాలని రానున్న వేసవికాలం దృష్టి లో ఉంచుకుని ప్రజలు వడదెబ్బ గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# తల తాకట్టు పెట్టైనా...!

- ఇరవై లక్షల ఇళ్లు కట్టిస్తాం...!!
- రాబోయే నాలుగేళ్లలో ఆ లక్ష్యాన్ని చేరుకుంటాం
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు
- కొణిజర్ల మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 13:** తల తాకట్టు పెట్టైనా రాబోవు నాలుగేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఇరవై లక్షల ఇళ్లు కట్టిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతీ పేదవానికి కట్టించి ఇవ్వడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొణిజర్ల మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొండవనమాలలో శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. కొణిజర్ల గ్రామానికి చెందిన దొండపాటి కిషన్ రావు కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనకంచి మోషే తల్లి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రెడ్డిగూడెంలో మరో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పుట్టిన ఊరుని కన్న తల్లితండ్రులను మరిచి పోతున్న ఈ రోజుల్లో తను పుట్టి పెరిగిన ఈ ఊరికి ఏదోక సాయం చేయాలనే తపనతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన వత్సవాయి రవిని, ఆయన శ్రేయోభిలాషి మాజీ ఎంపీపీ గోసు మధును అభినందించారు. వారిద్దరిని రామలక్ష్మణులుగా కీర్తించారు. రాబోవు మూడు నాలుగు రోజుల్లో సన్నాలకు బోనస్ పడుతుందని తెలిపారు. ఇప్పటి వరకు మూడు ఎకరాలు అన్న రైతులకు రైతు భరోసా అందిందని అంతకంటే ఎక్కువ ఎకరాలు అన్న వారికి త్వరలోనే పడుతుందని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా ప్రతీ హామీని అనేక ఇబ్బందులు ఎదురైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కృషితో గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు అయ్యాయన్నారు. కులగణనలో పాల్గొనని వారి కోసం మరొక మారు కులగణన చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు



